సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
గురువారం 27 ఫిబ్రవరి 2025 | పేజీలు : 4



## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

24

# ఎస్సేల్బీసీ టన్నల్ ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చండూర్ ఫిబ్రవరి 26 (సూర్య టుడే):
ఎస్సేల్బీసీ టన్నల్ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహాయక చర్యలు చేపడుతున్న అధికారులతో సమావేశం సహాయక చర్యలు చేపడుతున్న తీరు ఎదురవుతున్న సమస్యలపై ఆరా. ఘటన జరిగిన తీరును చేపడుతున్న సహాయక కార్యక్రమాలను ఎదురవుతున్న సమస్యలను వాటిని ఎలా అధిగమిస్తున్నామనే విషయాలను వివరించిన అధికారులు. మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంఘటన జరగడం చాలా దురదృష్టకరం, ఐదు రోజులుగా నిద్ర గారాలు మాని సహాయక చర్యలు చేపడుతున్నారు. కన్స్ట్రక్షన్ ఫీల్డ్ లో నాకున్న అనుభవంతో ఈ సమస్య నుండి బయటపడడానికి దేశవ్యాప్తంగా ఉన్న నిష్ణాతులతో మాట్లాడుతున్నాను. దీంట్లో ఎక్స్పర్ట్ అయిన హర్పాల్ సింగ్ తో ఫోన్లో మాట్లాడా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి దగ్గరుండి సహాయక చర్యల పై సమీక్ష చేస్తున్నారు. ప్రమాదంపై బిఆర్ఎస్ ట్రోల్స్ చేయడం బాధాకరం పది సంవత్సరాలుగా ఎస్ఎల్బీసీకి ఏమీ చేయని బిఆర్ఎస్ చిల్లర రాజకీయం చేస్తుంది. హరీష్ రావు ఇక్కడికి వచ్చి రాజకీయం చేయొద్దు, సహాయక చర్యల వాతావరణాన్ని చెడగొట్టొద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# కాకునూరు మహాలింగాన్ని దర్శించుకున్న పిఎసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి,(ఫిబ్రవరి26): కేశంపేట్ మండల పరిధిలోని కాకునూరు శ్రీ శ్రీ మహాలింగేశ్వర స్వామి ఎంతో మహిమలు ఉన్న మహాలింగం శివయ్యను శివరాత్రి పర్వదినాం సందర్భంగా దర్శించుకున్న పిఎసిఎస్ కొత్తపేట్ చైర్మన్ గాండ్ర జగదీశ్వర్ గౌడ్ దంపతులు లక్ష్మి, కుమారుడు సుశీనాథ్,అమ్మగారు కాకునూరు గ్రామ మాజీసర్పంచ్ లక్ష్మమ్మ, కుటుంబ సమేతంగా బుధవారం శివరాత్రి రోజు పరమశివుని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. బోలో శంకరుడు మహాలింగం పరమశివుడు అభిషేక ప్రియుడు. ఓ పండు, ఒక బిల్వ పత్రి ,మోతుకు పువ్వు, సమర్పించిన, ఓ చెంబెడు నీళ్లతో అభిషేకించిన అనుగ్రహిస్తాడని కోరిన కోరికలు తీర్చుతాడని భక్తులకు ఎంతో నమ్మకంతో మహాలింగాన్ని పూజిస్తారని జాతరకు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రజలు వస్తారని అన్నారు. భక్తుల కోరిన కోరికలు తీర్చుతాడని ప్రతి సంవత్సరం భక్తులు కాకునూర్ మహాలింగం శివయ్యను దర్శించుకుంటారని అన్నారు .




# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పడకేసిన పారిశుధ్యం

- రోడ్లపై పారుతున్న మురుగు
- పొంగిపొర్లుతున్న డ్రైనేజీ..
- జనం ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

2 లో

# అంగరంగవైభవంగా శివపార్వతుల కళ్యాణం






చింతపల్లి,సూర్యటుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 26
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో పురోహితులు ఆదిత్యని సత్యనారాయణ శర్మ,ఆదిత్యని మహేందర్ శర్మ, ఆదిత్యని భాస్కర్ శర్మ, ఆదిత్యని కిరణ్ శర్మ ఆధ్వర్యంలో దేవత మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ చైర్మెన్ కొమిరిశెట్టి వెంకటయ్య దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఉదయం నుంచి ఆలయానికి భక్తులు కిక్కిరిసిపోయారు.మహాశివున్ని దర్శించుకుని ఉపవాస దీక్షతో మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం సమయంలో ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. ఆలయచైర్మెన్ కొమిరిశెట్టి వెంకటయ్య చంద్రకళ, ఆలంపల్లిఅరుణకుమార్ అనిత సాంప్రదాయబద్ధంగా కళ్యాణతంతు జరిపించారు. కళ్యాణ మహోత్సవానికి అధికసంఖ్యలో గ్రామ ప్రజలు హాజరయ్యారు. సాయిబాబా ఆస్థాన గానకచేరి ఆధ్వర్యంలో శ్రావ్యమైన సంగీతం,పాటలు,భజన కొనసాగింది. కార్యక్రమంలో ముచ్చర్ల యాదగిరి, చెనమోని రాములు, గోవిందు యాదగిరి, బొలసాని సత్యనారాయణ, ఎళ్ళంకి రవి,వీరమల్ల యాదయ్య,తెరటిపల్లి రాములు, ఆలంపల్లి వెంకటయ్య,వి.కె శ్రీను,ఉప్పల యాదయ్య,చెట్లపల్లి సత్యనారాయణ,సముద్రాల నగేష్,డాక్టర్ శ్రీనివాసరావు,కుకుడాల శ్రీను,మనోహర్ రాజు,మోర వెంకటరమణ,ఎల్లెంకి అశోక్, తదితరులు పాల్గొన్నారు.ఆదేశాలతో మా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి దగ్గరుండి సహాయక చర్యల పై సమీక్ష చేస్తున్నారు. ప్రమాదంపై బిఆర్ఎస్ ట్రోల్స్ చేయడం బాధాకరం పది సంవత్సరాలుగా ఎస్ఎల్బీసీకి ఏమీ చేయని బిఆర్ఎస్ చిల్లర రాజకీయం చేస్తుంది. హరీష్ రావు ఇక్కడికి వచ్చి రాజకీయం చేయొద్దు, సహాయక చర్యల వాతావరణాన్ని చెడగొట్టొద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ మహాశివరాత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు



చండూర్ ఫిబ్రవరి 26 (సూర్య టుడే):
చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో శ్రీ ఓంకారేశ్వర స్వామి వారి దేవస్థానము లో బుధవారం రోజు శివలింగానికి అభిషేకం, శివ కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు ఆలయ ప్రవేశము, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశన, ఋత్విక్ వరుణ ప్రధానం, దీక్షాధారణ, ఓంకారేశ్వర స్వామి వారికి విశేష ఏకాదశ రుద్రాభిషేకము, నవగ్రహ, వాస్తు యోగినీ, క్షేత్రపాలక, సర్వతోభద్ర మండల ఆవాహనాలు, ఉపచార పూజలు, నీరాజన, మంత్రపుష్పములు, ఉదయం 11:30 గంటలకు అగ్నిప్రతిష్టాపన, రుద్రహోమం, ఆజ్యపూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 6:00 గంటలకు మండప పునఃపూజలు, ఆవాహిత దేవతా హోమములు. రాత్రి 7:05 గంటలకు శ్రీ శివపార్వతుల కల్యాణ మహోత్సవము. రాత్రి 11:15 గంటలకు లింగోద్భవ కాల అభిషేక ప్రారంభము, విశేష, వైభవ అలంకరణ, బిల్వార్చన, ఆధ్యాత్మిక భజనా గానములు, శివరాత్రి జాగరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, చైర్మన్, మాజీ ఎమ్ పి పి బోయపల్లి రామచంద్రము గౌడ్ రమాదేవి, బోయపల్లి వెంకటేశం గౌడ్ వనజ, బోయపల్లి అనంత కుమార్ గౌడ్ శ్రీలేఖ, ఈశ్వర్ గౌడ్ అండమ్మ, వారి బంధువులు, ఆలయ అర్చకులు శ్రీ గుర్రం మహేష్, శ్రీ ముషం సురేష్, శ్రీ మన్న సాయన్న, అంగడిపేట పెద్దలు, గ్రామస్తులు, సాయి సూర్య ప్రతినిధి ఇర్గి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ పై పాక్సోకేసు నమోదు

ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 26
ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కీచక టీచర్ వ్యవహారం బయటపడింది. నాదర్గుల్ గ్రామంలో ఉన్న సెయింట్ మ్యాథ్యూస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల ఆ స్కూల్ ఫిజిక్స్ టీచర్ గా పని చేస్తున్నటువంటి మనీష్ 20 అనే వ్యక్తి ఆమె వెంటపడుతూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆదిబట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోక్సో కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్ కు తరలించామని ఆదిభట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పడకేసిన పారిశుధ్యం

తుర్కయంజాల్ –సూర్య టుడే :తుర్కయంజాల్ లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా మారింది. మురుగుతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపై మురుగు నీరు వరద లా ప్రవహిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు వాపోతున్నారు.నిత్యం రద్దీగా ఉండే రహదారి సైతం డ్రైనేజీ పొంగిపొర్లుతుంటే మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గత వారం రోజుల నుంచి మురుగు నీరు ప్రవహిస్తున్న అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. చాలా రోజులుగా పరిస్థితి ఇలాగే ఉంది. దీంతో అటువైపు వెళ్లే వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించమని చుట్టుపక్కల ఇండ్లవారు అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన చలనం లేదంటూ ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## శివన్నామస్మరణంతో మారుమోగిన మల్లెపల్లి పట్టణం








కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే:
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కొండమల్లేపల్లి చౌరస్తాలో గల శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో బుధవారం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి, పురోహితుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున పురోహితులు దేవత మూర్తుల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు భారీ ఎత్తున పాల్గొని శివనామస్మరణంతో కొండమల్లేపల్లి పట్టణం మారుమోగేలా అంగరంగ వైభవంగా ఘనంగా పూజలు నిర్వహించారు .ముఖ్యంగా శివుడికి పంచామృ తాలతో అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నాయని మాధవరెడ్డి మాట్లాడుతూ హిందువులు కుటుంబ సమేతంగా వచ్చి ఆలయాలలో పూజలు నిర్వహించడం వలన మానసిక ప్రశాంతత తో పాటు ఐక్యత, మంచి నడవడిక ఏర్పడుతుందన్నారు. మన భావితరాల పిల్లలకు భారతీయ సంస్కృతిని అందజేసిన వారం అవుతామన్నారు. భారతదేశం మన హిందూ మతంలో గొప్ప సంప్రదాయాన్ని అందించిందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష, జాగరణ ,భజన కార్యక్రమాలుంటాయన్నారు. అంత శివుడి ఆశీర్వాదం అన్నారు.

# చండూర్ లో ఘనంగా మహశివరాత్రి వేడుకలు





చండూర్ ఫిబ్రవరి 26 (సూర్య టుడే):
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటి కేంద్రంలోని భవాని శంకర దేవాలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివలింగానికి అభిషేకాలు చేస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాత్రి శివ పార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్, నల్లగొండ జిల్లా డిసిసిబి జిల్లా డైరెక్టర్ చండూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్, సన్ షైన్ అధినేత కోడి సుష్మ వెంకన్న, వడ్డేపల్లి సుబ్బయ్య, వడ్డేపల్లి గోపాల్ గౌడ్, సోమ శ్రీనివాస్, నవీన్, నాగరాజు, అర్చకులు మన్న తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అప్పారెడ్డిగూడ, నందిగామ, లింగమూర్తులు శివాలయాం లో భక్తుల రద్దీ ...





(నందిగామ సూర్య న్యూస్ టుడే ఫి(బ్రవరి 26)మహా శివరాత్రి పర్వదిన%శీ% పురస్కరిం చుకొని బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు శివుడిని పూజించడానికి ఆలయాలకు తరలివచ్చారు .అప్పా రెడ్డిగూడ, నందిగామ, లింగమూ ర్తులు శివాలయా%శీ% లో భక్తుల రద్దీ మొదలైంది, తెల్లవారుజాము నుంచే, కుటుంబాలు తమ సాంప్రదాయ దుస్తులను ధరించి, ప్రత్యేకంగా అలంకరించబడిన తమ సమీప దేవాలయాని సందర్శించ డానికి భక్తులు ప్రారంభించారు. ఆలయంలో భక్తులను పెద్ద సంఖ్యలో ఆకర్షిస్తుంది. పండ్లు, బేల్ ఆకులు, పువ్వులు మొదలైన వాటితో పూజార్లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.రాత్రిపూట ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుటకు నిర్వాహకులు ప్లాన్ చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రతాప్, గణేష్, చెన్న కృష్ణ, ఆంజనేయులు,శ్రీనివాస్, యాదగిరి, రాజలింగం, నరేష్, మదు, బాను,రవి,

## సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తజనం.



జహీరాబాద్ సూర్య న్యూస్ ఫిబ్రవరి 26 జహీరాబాద్ పట్టణ సమీపంలోని సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తజనం పోటెత్తారు. ఉపవాసం ఉన్న భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు డప్పు వాయిద్యాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. స్థానిక పట్టణ ఎస్సై కాశీనాథ్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రుద్రాక్ష శివాలయంలో ఘనంగా పూజలు హెూమాలు కళ్యాణం






షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 26):షాద్ నగర్ బైపాస్ రుద్రాక్ష శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అంగ రంగ వైభవంగా శివయ్యకు పూజలు,

హెూమాలు, కళ్యాణం, నిర్వహించిన శివ హనుమాన్ కాలనీ ప్రజలు, ఎంతో ఘనంగా చూడముచ్చటగా శివనామా లతో భజనలతో ఉదయం నుండి మొదలుకొని సాయంత్రం వరకు శివయ్యకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ అధ్యక్షులు నడికూడా నరసింహ యాదవ్, అంజయ్య యాదవ్, బాలస్వామి యాదవ్, గాంధీ యాదవ్, మల్లేష్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, జర్నలిస్ట్ దర్శన్ గౌడ్, శివరాములు యాదవ్,యన్. బాలరాజు యాదవ్, మహేష్ యాదవ్, పెద్ద నరసింహులు, జంగయ్య యాదవ్,

లక్ష్మీనారాయణ గౌడ్, వెంకటరామిరెడ్డి, నక్కలచెన్నయ్య ,వేద పండితులు కిరణ్ పంతులు, మహిళలు కాలనీ ప్రజలు భక్తులు శివ నామాలతో ఘనంగా మహా శివరాత్రి పండుగను జరుపుకున్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ కు ధన్యవాదములు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతుల కు కృతజ్ఞతలు

చండూర్ ఫిబ్రవరి 26 (సూర్య టుడే):
కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం నందు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలలో భాగంగా ఈనెల 23 ఆదివారం నాడు చండూరు మున్సిపాలిటీ ప్రజలలో 400 మంది పైచిలుకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 110 మందిని కంటి ఆపరేషన్ లకు పంపించారు. వారు మంగళవారం, బుధవారం రోజులలో కంటి ఆపరేషన్ లను చేయించుకుని తిరిగి చండూరుకు చేరుకున్నారు. వారందరూ మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన శంకరా కంటి ఆసుపత్రి నందు కంటి ఆపరేషన్ చేయించుకున్నామని, మమ్మల్ని చాలా బాగా చూసుకున్నారని, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా చండూరు నుండి తీసుకెళ్లి అక్కడ ఆపరేషన్ చేయించడమే కాకుండా భోజన వసతులు కల్పించి, మందులు, కండ్లజోళ్ళు ఇచ్చి పంపించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సంతోషానికి కారణమైన సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ కి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ఋణపడి ఉంటామని తెలియజేస్తూ, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ చేయించుకుని వచ్చిన వారికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బూతరాజు దశరథలు పండ్లు, జ్యూసులను అందించారు. మీరు మాట్లాడుతూ నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి మెరుగైన కంటి చూపు వచ్చేంతవరకు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తుందని, త్వరలోనే చండూరులో మరొక ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని తెలిపారు. మీరు ఎమ్మెల్యే




దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ విజయ్, కారింగు వేణు, కారింగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేతకి సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ చైర్మన్ నరోత్తం.



జహీరాబాద్ సూర్య న్యూస్ ఫిబ్రవరి 26 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రోజు కేతకి సంగమేశ్వర స్వామిని రాష్ట్ర టిఎస్ఎస్ సిసి డిసి మాజీ చైర్మన్ వై .నరోత్తం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఈవో అధికారులు నరోత్తం కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు ఆలయాన్ని దర్శించుకున్న వారిలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు జి. నర్సింలు, చెంగల్ జైపాల్ తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో పరిధిలో శ్రీ కైలాసగిరి శివాలయంలో భక్తులు



బోలా శంకరుని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుండి బారులుతీరారు. ఒక్క జహీరాబాద్ ప్రాంతం ఉండే కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి శివుని దర్శించుకున్నారు. కైలాసగిరి శివాలయంలో ఉదయం నుండి పరమేశ్వరునికి అభిషేకాలు రుద్రాభిషేకం పత్రిచే అలంకరించి భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులు వారి కోరికలు,

మొక్కులు నెరవేర్చుకున్నారు. కైలాసగిరి శివాలయంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, మాజీ ఎంపీ బీపీ పాటిల్ ఆ పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు గణేష్ స్వామి నందు స్వామి భక్తులు పాల్గొన్నారు.

# రామేశ్వరం జాతరలో చలివేంద్రము.





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 26): ఫరూక్ నగర్ మండలం పరిధిలోని రాయికల్, గ్రామ శివారులో రామేశ్వరం ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం జాతరలో పద కొండు సంవత్సరాల నుండి భక్తులకు తాగునీరు అందిస్తున్నామని జిల్లా సాధన సమితి షాద్ నగర్ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ అన్నారు.

రామేశ్వరం జాతరకు విచ్చేసినటువంటి భక్తులకు దాహార్తి తీర్చేందుకు,ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఎమ్మెస్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా షాద్ నగర్ పట్టణ ఎస్ ఐ రాంచందర్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... షాద్ నగర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు ఎమ్మె సంతోష్ ఆధ్వర్యంలో గత పదకొండు సంవత్సరాల నుండి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తుల దాహార్తి తీర్చే. సేవా




కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని భక్తులు కొనియాడారు. వారు మాట్లాడుతూ.. యువకులు, సేవ దృక్పథ కలిగిన పెద్దలు, భగవంతుని సన్నిధిలో భక్తులకు సేవా కార్యక్రమాలు చేయాలని అలాగే అనేక సేవ కార్యక్రమాల్లో యువకులు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎమ్మె సంతోష్, కార్యదర్శి దర్గ వెంకటేష్, సమితి నాయకులు ఆవ జగన్, మహిపాల్ రెడ్డి, నాని, రోహన్, సూర్య, కార్తీక్, శ్రీచరణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**ఎమ్మెల్యే రంగారెడ్డి**
**-ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి**
**-అభిషేకాలు, అర్చనలు**
**-భక్తులతో కిటకిటలాడిన ఆలయం**
**-భద్రత సిబ్బందితో భారీ ఏర్పాట్లు**

యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 26) :. మండల పరిధిలో నంది వనపర్తి లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మహాశివరాత్రి సందర్భంగా పురస్కరించుకొని సిద్దేశ్వరాలయం, నందీశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. మహాశివరాత్రి అనగానే శివ పార్వతిని గౌరవించే పండగ అని గుర్తు చేశారు. ఉదయం నుండి భక్తులు అభిషేకాలు అర్చనలు వ్రతాలు పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు ఉపవాస దీక్ష చేసి నందీశ్వర ఆలయంలో పండ్లు, పువ్వులతో పూజ చేసి ఉపవాస దీక్ష విరమించారు. చుట్టుముట్టు జిల్లాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. శివుని ముందు తమ కోరికలు తీర్చాలని మొక్కుకున్నారు. ఉపవాస దీక్ష వల్ల శరీరం మనసు శుద్ధి మెరుగుపడుతుందని , ఆధ్యాత్మిక చింతన అవగాహన పెరుగుతుందని అన్నారు. బుధవారం రాత్రంతా జాగారం చేశారు. ఆలయ పరిధిలో ఒగ్గు కళాకారుల చేత పాటలు, డీజీలతో డ్యాన్సులు వివిధ రకాల ప్రోగ్రామ్లను ఏర్పాటు చేశారు.

వైద్య సదుపాయాలు

ఆలయ ప్రాంగణంలో రెండు మెడికల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. దేవాలయాల పరిసరాల్లో అత్యవసర వైద్య సేవలు అందించారు.

పోలీస్ భద్రత సిబ్బందితో ఏర్పాటు

ఆలయ పరిసరాల్లో ఎటువంటి సంఘర్షణలు జరగకుండా శాంతిభద్రతలు పర్యవేక్షణ కోసం ఏసిపి రాజు, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు, సత్యనారాయణ తో భద్రత ఏర్పాటు చేశారు. వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. వారికి త్రాగునీరు, ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాది జెడ్పిటిసి భూపతి గల్ల మహిపాల్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, ఉప్పల్ భాస్కర్, నర్రె భాష, పంది సుధాకర్, ముచ్చర్ల వెంకటయ్య, నూకం మహేందర్, ఇటికాల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, కొంగళ్ళ జోగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

